# శ్రీమతి పద్మ దేవేందర్ రెడ్డి శాసనసభ ఉప సభాపతిగా ఎన్నికైన సందర్భంగా చేసిన ప్రసంగము

★★★

సభకు నమస్కారము. తెలంగాణా రాష్ట్ర తొలి ఉపసభాపతిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, వారితోపాటు సహకరించిన అన్ని రాజకీయ పార్టీల శాసనసభా పక్ష నేతలకు, గౌరవ సభ్యులకూ అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాను.

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుతో 60 సవంత్సరాల కల నెరవేరింది. 60 సంవత్సరాలు ఇబ్బంది పడ్డా, ప్రజలకు ఒక వైపు స్వేచ్ఛా వాయువులు అందిస్తున్నా మరోవైపు పునర్నిర్మాణం జరగాలని నాలుగు కోట్ల మంది ప్రజలు ఆశిస్తూ, సభ వైపు దృష్టి పెట్టారు. ఆ పునర్నిర్మాణ ప్రక్రియకు మన సభ ద్వారా శ్రీకారం చుట్టవలసిన బాధ్యత మనందరి పైన ఉంది. ప్రభుత్వం చేసే నిర్ణయాలన్నీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉండాలని, వాటికి ప్రతిపక్ష పార్టీల సలహాలు, సూచనలతో ఆరోగ్యవంతమైన చర్చలు సఫలంగా జరగాలని, వాటికి సద్విమర్శలు మాత్రమే చేస్తూ, ఆ చర్చల రూపంలో ప్రభుత్వానికి సలహాలు ఇస్తూ సమర్థవంతమైన ఫలాలను ప్రజలకు అందించే విధంగా ఈ సభ పరస్పరం సహకరించుకోవాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మన దేశంలోని 29 రాష్ట్రాలలో, 29వ రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రం, తొలి శాసనసభను, భవిష్యత్తు తరాలు ఆదర్శంగా తీసుకోవాలనీ, మార్గ నిర్దేశకంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సభలో ఉన్న సభ్యులందరూ పరస్పరం సహకరించుకోవాలని, ఎక్కడా కూడా సభా మర్యాదలకు భంగం కలుగకుండా గౌరవ సభ్యులందరూ సహకరించే విధంగా ఉండాలని, ఉపసభాపతిగా ఎన్నుకున్నందుకు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని మీ అందరికీ తెలియ చేసుకుంటూ, .నన్ను ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎన్నుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి , వారితోపాటు సహకరించిన అన్ని రాజకీయ పార్టీల శాసనసభా పక్ష నేతలకు, గౌరవ సభ్యులందరికీ నేను మరోసారి ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాను.